విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు

- ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం

విశాలాంధ్ర - ఏలూరు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో స్థానిక సంస్థల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించబడిన ఎన్నికల పరిశీలకులు, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ గురువారం జిల్లాలో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక కలెక్టరేట్ కు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు ఎస్. సురేష్ కుమార్ కు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి . అరుణ్ బాబు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబందించిన ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు సురేష్ కుమార్ కు

వివరించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 48 మండలాలు, ఏలూరు కార్పొరేషన్ తో పాటు 8 మునిసిపాలిటీలు, 2 నగర పంచాయితీలు ఉన్నాయన్నారు. 856 మంది ఎంపిటిసిలు, 48 మంది జెడ్పీటీసీలు, 180 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, 21 మంది ఎక్స్ ఆఫీసియో సభ్యులతో కలిసి 1105 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. 48 ఫ్లైయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆయా ఎన్నికల విధులు నిర్వహించేందుకు నోడల్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ పరిశీలకులకు వివరించారు. అనంతరం ఎన్నికల పరిశీలకులు, పాఠశాల విద్యా శాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ గోదావరిలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడం ఆనవాయితీ ఉందని అన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నామినేషన్ల వేసేందుకు తుది రోజు నాటికి 8 మంది అభ్యర్థులు 15 నామినేషన్లను వేశారన్నారు. ఈనెల 24వ తేదీ శుక్రవారం నామినేషన్ల పరిశీలన జరుగుతుందని, ఈ నెల 27వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉందని, తదుపరి పోటీలో ఎంత మంది అభ్యర్థులు ఉంటారనే అంశంపై స్పష్టత వస్తుందన్నారు.

పైడిపర్రు సంఘటనలో పూర్తి విచారణ జరపాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి.అప్పలస్వామి

విశాలాంధ్ర - తణుకు : పైడిపర్రు జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన సంఘటనలో విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయులపై సంబంధిత విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి టి అప్పలస్వామి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కే మణికంఠ,ఏ వి ఎస్ విద్యార్థి సంఘం నాయకులు సి హెచ్ శివ లు డిమాండ్ చేశారు. గురువారం తణుకు మండలం పైడిపర్రు జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులతో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జరిగిన సంఘటనపై విద్యాశాఖ అధికారులు తక్షణం దర్యాప్తు చేపట్టి ఘటనకు పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు యు. మురళి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్. సాయిలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు 9 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-ఏలూరు : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి గురువారం తొమ్మిది నామినేషన్ లు దాఖలయ్యాయి. వైసీపీ తరపున తణుకు కు చెందిన వంకా రవీంద్రనాథ్ 2 సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా నల్లి రాజేష్ 2 సెట్లు, టీడీపీ తరపున వీరవల్లి చంద్రశేఖర్ 1 సెట్, స్వతంత్ర అభ్యర్థిగా పసల వెంకటాచలం 1 సెట్, వైసిపి తరపున జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ ఒక సెట్ , స్వతంత్ర అభ్యర్థిగా గోరింక దాసు 1 సెట్, స్వతంత్ర అభ్యర్థిగా దేవరపల్లి ఆదాం 1 సెట్ నామినేషన్లను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి . అరుణ్ బాబుకు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ల దాఖలు ముగిసే సమయానికి ఇంతవరకు జిల్లాలో 8 మంది అభ్యర్థులు 15 నామినేషన్లను దాఖలు చేశారు.జిల్లా రెవిన్యూ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి ఏ.వి.ఎన్.ఎస్. మూర్తి, ప్రభృతులు పాల్గొన్నారు.

సర్రాజు అంటే ఒక ధైర్యం

- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

విశాలాంధ్ర -భీమవరం, టౌన్ : మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి సర్రాజు అంటే ఒక ధైర్యం అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు. గురువారం సర్రాజు స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్రాజు కుమారులైన వెంకట శ్రీనివాసరాజు (వాసు), యుగంధర్ నాగవర్మ (వర్మ) లను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరం కలిసి ఒకేసారి అసెంబ్లీలో అడుగు పెట్టామని, అభివృద్ధి పరంగా ఆనాడు ఆయన ఉండి నియోజకవర్గాన్ని, తాను భీమవరం నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసే విధంగా కలిసి పనిచేసామని అన్నారు. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వెంట రెండవ పట్టణ జెసీఏ కన్వీనర్ గాదిరాజు సుబ్రహ్మణ్యం రాజు (తాతరాజు), తోట భోగయ్య తదితరులున్నారు.

జర్నలిస్టులకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర -కొయ్యలగూడెం : ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పత్రిక విలేకరులకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని గోపాలపురం ప్రింట్ మీడియా అధ్యక్షులు ఆబోతు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామానికి చెందిన ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తున్న తప్పెట్ల శ్రీనివాస్, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విలేకరికిగోపాలపురం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సభ్యులు, శ్రీనివాసును పరామర్శించి, పండ్లు, కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, దాసరి రామారావు, కార్యదర్శి జంగా వెంకటరామిరెడ్డి, సహాయ కార్యదర్శి సిర్రా కృపారావు, కోశాధికారి తిగిరిపల్లి గాబ్రియేలు, సభ్యులు ఎం. హరికృష్ణ కొడమంచిలి మాణిక్యం, జానపాటి కిషోర్, పాముల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులలో రక్తహీనత లేకుండా చూడాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు ,సి.హెచ్.అగ్ర హారం గ్రామాల్లోని పాఠశాలలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమలలో భాగంగా విద్యార్థులకు ఐరన్ మాత్రలు వేసినట్లు లెప్రసి నోడల్ పర్సన్ నామాల రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త హీనత అంటే శరీరంలోని హిమోగ్లోబిన్ శాతం తగ్గడమని, మనం తీసుకొనే ఆహారం బట్టి మన ఆరోగ్యం ఉంటుందని, ఐరన్ లోపం ఉండుట వలన కళ్ళు,నాలుక,గోళ్ళు,అరచేతులు పాలిపోవడం, తల నొప్పి, శ్వాస సంబంధమైన సమస్యలు, అలసట వంటివి వస్తాయని తెలియ జేశారు.ఈ కార్య క్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు బి.కాంతిశ్రీ, మంజుల, రంగనాయకులు, యుపి.స్కూల్ హెచ్ఎం సి.హెచ్.దుర్గ భవాని, ఉపాధ్యాయులు,విద్యార్థులు, ఎం ఎల్ హెచ్ పి లు,ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెనూ చార్జీలు పెంచాలి

విశాలాంధ్ర - కుక్కునూరు : మధ్యాహ్న భోజనం కార్మికులకు మెనూ చార్జీలు పెంచి ప్రమాద బీమా అమలు చేయాలని ఆ కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి కోరారు. కుక్కునూరు లో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భోజన సదుపాయానికి అవసరమైన వంట పాత్రలు, గ్యాస్, వంటివి సరఫరా చేయడం లేదన్నారు. మార్కెట్ రేటు కు సరిపడా మెనూ చార్జీలు అమలు చేయాలని, వంట సమయంలో ఏదైనా అపాయం జరిగితే ప్రమాద బీమా వర్తించే విధంగా నిబంధనలు తేవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు కుంజా నాగలక్ష్మి, పుష్ప, చిట్టెమ్మ ,మంగమ్మ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: బయ్యనగూడెం గ్రామంలో ప్రధాన జాతీయ రహదారి నూతన నిర్మాణం చేపట్టి రహదారి ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలు మార్చుతున్న కారణంగా విద్యుత్ సరఫరా శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. బయ్యనగూడెం 33కె వి ఫీడర్ మరమ్మతులు జరుగుతున్న సందర్భంగా జంగారెడ్డిగూడెం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదేశాల మేరకు శుక్రవారం బయ్యనగూడెం, వేదాంతపురం సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, రైతులు,వ్యాపారస్తులు, గ్రామాల ప్రజలు సహకరించాలని ఇన్‌చార్జి ఏఈ కె. మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

భవిత కేంద్రం భవనానికి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

విశాలాంధ్ర-టి నరసాపురం : టి నరసాపురం ఎంపియుపి పాఠశాల ఆవరణలోని భవితాకేంద్రం పాఠశాలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని జడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్య నారాయణ రాజు (సూరి బాబు) అన్నారు. తహశీల్దార్ జెవి సుబ్బారావుతో కలిసి స్థానిక భవిత కేంద్రాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల భవనానికి మరమ్మతులు నిర్వహించాలని, కిటికీలు, పెయింటింగ్ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఈ కార్యక్ర మంలో భవిత పాఠశాల ఉపాధ్యాయుడు జె. శ్రీను, సచివాలయాల మండల కన్వీనర్ ఉమ్మడి తేజ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పెద్దింట్లమ్మ జాతర



విశాలాంధ్ర - కలిదిండి: మూలలంకలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి 54వ వార్షిక మహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు ఆలయ చైర్మన్ యడ్ల.కృష్ణ గురువారం తెలిపారు. మండలంలోని మూలలంక గ్రామంలో వేంచేసియున్న పెద్దింట్లమ్మ అమ్మవారి ఉత్సవాలు శుక్రవారం రాత్రి 8 గంటల కు మేళ తాళాలతో, విచిత్ర వేషధారణలతో, అబ్బుర పరిచే బాణాసంచా ప్రజ్వలల తో, మురళి కోలాటాల నృత్యాలతో, రెక్కల డాన్సులతో, గరగ నృత్యాలతో అంగరంగ వైభవంగా అమ్మవారి జాతరను ప్రారంభిస్తున్నా మన్నారు. 11 రోజులు పాటు జరుగు ఈ ఉత్సవాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కలను చెల్లించుకుంటా రన్నారు. వచ్చే నెల 6న అఖండ అన్న సమారాధన కార్యక్రమం జరుపబడుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థుల దృష్టి పరీక్షలపై ఉండాలి

విశాలాంధ్ర-తణుకు: విద్యార్థుల దృష్టి ఇక పరీక్షలపై ఉండాలని అనవసరమైన ఆలోచ నలు మానాలని క్రమశిక్ష ణతో ఉండి దేశాన్ని ప్రేమించాలని డాక్టర్ కోడూరి పుష్పావతి అన్నారు. గురువారం స్థానిక ఎస్ ఎన్ వి టి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున పర్యావరణ పరిరక్షణ పై నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మానవతా తణుకు శాఖ అధ్యక్షులు ఆలపాటి సుబ్బారావు, మానవతా సభ్యులు బహుమతులను అందించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పి. నాగవేణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోడూరి రాధా పుష్పావతి మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని అలవర్చు కోవాలన్నారు. ఈ సభలో డాక్టర్ కోడూరి రాధా పుష్పవతిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో తణుకు శాఖ అధ్యక్షులు ఆలపాటి సుబ్బారావు, మానవతా సభ్యులు ఆలపాటి సోమేశ్వరరావు పూలమాల వీరభద్రం, కళాశాల అధ్యాపకులు కర్రి భవాని, శ్రీనివాసన్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ మానివేసిన విద్యార్థులకు మళ్లీ అవకాశం

విశాలాంధ్ర-కుక్కునూరు : ఇంటర్ చదువుతూ మధ్యలో మానివేసిన విద్యార్థులకు ఏపీ ఇంటర్మీడియట్ బోర్డు సార్వత్రిక విద్యావిధానాన్ని ప్రవేశపెట్టినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ ఖాసిం పీరా తెలిపారు. ఈనెల 27 లోపు పదవ తరగతి మార్కుల జాబితాతో జూనియర్ కళాశాలకు రావాలని కోరారు. వారికి ఇంటర్లో ప్రత్యేక ప్రవేశం కల్పించి శిక్షణ, బోధన అందించి ఏప్రిల్ లో జరిగే పరీక్షలకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు.

మోతాదు మించి పురుగు మందులు వాడవద్దు

విశాలాంధ్ర - నిడమర్రు: వరి పండించే రైతులు వరి పంటలకు మోతాదు మించి ఎరువులు, పురుగు మందులు వాడరాదని నిడమర్రు మండల వ్యవసాయ అధికారి బిన్సీ బాబు అన్నారు. గురువారం నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో భాగంగా రైతులతో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎరువులు వాడడం తగ్గించాలని, కాంప్లెక్స్ ఎరువులు పైపాటుగా వేయడం వల్ల ఇందులో ఉన్న భాస్వరం పొటాషియం మొక్కలకు అందుతుందని ఆమె తెలిపారు.రైతులకు ఉచితంగా వేప నూనె అందజేశారు. మండలంలో ఈ-క్రాప్ పంట నమోదు ప్రక్రియ అందరికీ పూర్తయిందని, మిగిలి ఉన్న రైతులు ఉంటే వెంటనే ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ బి రవి, రైతులు కొంపల్లి నాగేశ్వరరావు, తుంగ రాంబాబు, నాగ శీను, తదితర రైతులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : ఎస్ఐ నంబూరి చంటిబాబు గురువారం ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీసులను సమావేశ పరిచి గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగ కుండా చూడాలని, మహిళా పోలీసులకు వివరించారు. కేటాయించిన విధులను బాధ్యతగా చేయాల న్నారు. గ్రామ పరిధిలో మహిళా రక్షణ చట్టాలపై అవగా హన కలిగించాలని, ఫేక్ లోన్ యాప్స్ గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. మహిళా పోలీసులకు అప్పగించిన విధులను బాధ్యతగా చేయాలని, మీ గ్రామ పరిధిలో ఉన్న రౌడీ షీటర్స్, అనుమానితులను గమనించాలని, వారి దినచర్యలను ఎప్పటి కప్పుడు పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని ఆదేశించారు.

అగ్రిగోల్డ్ కేసు విచారణ

విశాలాంధ్ర-ఏలూరు: అగ్రిగోల్డ్ కేసు విచారణకు గురువారం ప్రత్యేక న్యాయ స్థానం ఏలూరు వచ్చినట్లు అగ్రి గోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బివి చంద్రశేఖర రావు తెలిపారు.తొలిసారిగా బాధితుల తరపున కోర్టులో చర్చ జరగడం శుభపరిణామంగా భావిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, సీపీఐ నాయకులు, న్యాయవాది కె.నాగభూషణరావు, ఎపి న్యాయవాది పి.ఎస్. చందు బాధితుల తరుపున పాల్గొన్నారు. సుమారు 30 నిమిషాల పాటు వాదనలు వినిపించారన్నారు. ఈ విచారణలో భాగంగా కె.నాగభూషణరావు,పి.ఎస్ చందు 32 లక్షల బాధితుల తరఫున విషయాన్ని కూలంకషంగా జడ్జికి విశదీకరించి సాధ్యమైనంత త్వరగా బాధితులకు పరిష్కారం జరగాలని కోరారు .కర్ణాటక లోని ఆస్తులు అమ్మకం కొరకు గతంలో వేసిన పిటీషన్ గురించి కె.నాగభూషణరావు పరిష్కారం కోరగా జడ్జి ఆ విషయంపై విచారించుటకు శుక్రవారానికి వాయిదా వేసినట్లు చంద్రశేఖర రావు తెలిపారు. కర్ణాటక అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గురుమూర్తి పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ ఆదేశాలు బేఖాతర్

- ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళి హుష్ కాకి
- మండలంలో బుట్ట దాఖలైన ఎన్నికల కోడ్
- మండల స్థాయి అధికారులు విధుల్లో ఉన్నారా..?

విశాలాంధ్ర - పెనుమంట్ర: ఎన్నికల కమిషన్ ఆదేశాలను పెనుమంట్ర మండలంలో అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. కోడ్ అమలు ప్రశ్నార్థకంగా మారింది. మండలంలో ఎక్కడ ఎన్నికల కోడ్ అమలు కాకపోవడంపై ప్రజలు ముక్కున వేసుకుంటున్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రభుత్వాన్ని నడిపే పాలకుల ఫోటోలు పథకాలను సంబంధించిన ప్రధాన హోర్డింగ్ లు, క్యాలెండర్ లు, ఫ్లెక్సీలు తొలగించవలసి ఉంది.˚ మండలం లో ఎన్నికల కోడ్ ను బుట్ట దాఖలా చేశారు.ఎన్నికల కోడ్ తప్పనిసరిగా అమలు చేయవలసిన అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండలంలోని మార్టేరు-1, మార్టేరు-2, ఆలమూరు సచివాలయాలు నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. సచివాలయాలను పర్యవేక్షించవలసిన ఉన్నతాధికారులు అసలు విధుల్లో ఉన్నారా..లేదా ..అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి

చెరువుల ఆక్రమణల తొలగింపు

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో చెరువుల ఆక్రమణలను తొలగించే పనులను మొదలు పెట్టారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చెరువు గర్భాల ఆక్రమణలు తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆక్రమణల తొలగింపును ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. దీనిలో భాగంగా మండలంలో తొలగింపు పనులు చేపట్టారు. మండలంలో దాదాపు 90 చెరువులలో 800 ఎకరాలు ఆక్రమణలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వీటిలో కె.గోకవరం పెద్ద చెరువులోని 19 ఎకరాలను, కొత్తపల్లి గుమ్మడికుంట చెరువులోని 7 ఎకరాల 32 సెంట్ల ఆక్రమణలు పూర్తిగా తొలగించినట్టు మండల తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, ఎంపిడిఓ ఆశీర్వాదం గురువారం తెలిపారు. వీటి తొలగింపులో ఈ గ్రామాల రెవెన్యూ అధికారులు పంచాయతీ కార్యదర్శులు వీరబాబు, శర్మ, పాపయ్య, సుజాత పాల్గొన్నారు. ఆక్రమణలన్నింటిని త్వరలో తొలగిస్తామని అధికారులు వెల్లడించారు.

చెరువు వద్ద కాపలా

విశాలాంధ్ర - లింగపాలెం : మల్లసముద్రం చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరగ కుండా అధికారులు చర్యలు తీసుకు న్నారు. దీనిలో భాగంగా బుధ, గురువారా లలో రాత్రి సమయంలో ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసుశాఖ సిబ్బంది చెరువు వద్ద కాపలాగా ఉన్నారు. ఈ కాపలా ప్రతీరోజు కొనసాగుతూనే ఉంటుందని, మరో ప్రత్యేక బృందం తనిఖీలకు ఏర్పాటు చేశామని తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ తెలిపారు. మట్టి తవ్వకాల నిలుపుదలకు రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కారం దారయ్య ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో గురువారం డిమాండ్ చేశారు. అంగన్వాడిలో పనిచేసే టీచర్స్, హెల్పర్స్ వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోయారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 ఏళ్లకు పెంచడంతోపాటు అనంతరం పెన్షన్ ఇవ్వాలని, అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని, పెండింగ్ బిల్లులు విడుదల తదితర డిమాండ్లతో శుక్రవారం నుండి రిలే నిరాహార దీక్షలు చేపడు తున్నట్లు పేర్కొన్నారు.

ఇంటి దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం పట్టణంలోని అశోక్ నగర్ నివాసిని అయిన **పచ్చ విజయలక్ష్మి సరోజినీ దేవి** అను నాకు చెందిన జంగారెడ్డిగూడెం పట్టణంలోని స్థిరాస్తి అయిన **సర్వే నెంబర్ 461/1,2 లో 276 చ.గ ఇంటి డాక్యుమెంట్ నెంబర్ 1783/2007** గల దస్తావేజును ది.24.1.2023 వ తేదీన ఇంటి వద్ద నుండి జిరాక్స్ తీయించడానికి తీసుకు వెళ్ళే క్రమంలో మార్గమధ్యంలో దస్తావేజులు పోయినవి. కావున దొరికిన వారు ఈ క్రింది ఇవ్వబడిన అడ్రసునకు తెలుపగలరు.

పచ్చ విజయలక్ష్మి సరోజినీ దేవి
(భర్త) గోవర్ధన శ్రీనివాసరావు,
కొయ్యలగూడె. సెల్ : 9849206716.

భూ యజమానులకు రీ సర్వే వరం

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర -ఉండి : రీ సర్వేకు భూ యజమానులకు గొప్ప వరమని దీనిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి కోరారు. గురువారం మండలంలోని ఉప్పులూరులో జరుగుతున్న భూ సర్వే డ్రోన్ ఫ్లై ను జిల్లా కలెక్టర్, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ ఎం. సూర్య తేజ తో కలసి సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్థానిక రైతులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం భూ రీసర్వే పనులను చేపట్టిందన్నారు. తహసీల్దార్లు, వీఆర్వోలు భూ రీ సర్వే ఉపయోగాలపై రైతులందరికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డి.ఎస్.ఎల్.ఓకు సూచించారు. ఒక వారంలోపుగా ఓ.ఆర్.ఐ మ్యాప్ లు రానున్నాయని అన్ని మండలాల సర్వే, రెవిన్యూ సిబ్బంది ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇన్‌చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. సూర్య తేజ రైతులతో మాట్లాడుతూ భూ రీ సర్వే వలన కలిగే ప్రయోజనాలను విపులంగా తెలియజేశారు. .సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో దాసి రాజు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహశీల్దారు యం.రవీంద్ర కుమార్, యంపిడివో ఏపీ అప్పారావు, గ్రామ సర్పంచ్ యర్రా దుర్గా రావు, ఎంపీటీసీ సభ్యులు నిమ్మల కేశవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

లోపూడిలో 30 కాసుల బంగారం చోరీ

విశాలాంధ్ర - ముసునూరు: లోపూడిలో 30 కాసుల బంగారం చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని లోపూడి గ్రామానికి చెందిన కోటగిరి శేషగిరిరావు గత 15 రోజుల క్రితం గన్నవరం దగ్గరలోని పెదఅవుటుపల్లి ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని, తమ కుటుంబ సభ్యుల ఇంట్లో శుభ కార్యం వుండటంతో హైదరాబాద్ వెళ్లి వచ్చి చూసే సరికే బీరువాలో దాచిన బంగారం నల్లపూసల గొలుసు-5కాసులు, పగడాల హారం-5కాసులు, లాకెట్లు రెండు-5 కాసులు, సాదాహారం- 5కాసులు, చెవిదుద్దులు- 5కాసులు, ఉంగరాలు రెండు మొత్తం కలిపి 30 కాసులు బంగారం,వెండీ వస్తువులు,ఇలా పలు వస్తువులు దొంగి లించారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నూజివీడు సి.ఐ అంకబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ తెలిపారు. క్లూ స్ టీం సభ్యులు వచ్చి ఆ ఏరియా పరిసర ప్రాంతాల్లో విచారణ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చేబ్రోలు పోస్టాఫీసులో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం చేబ్రోలు పోస్ట్ ఆఫీస్‌లో ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగింది. కార్యాలయం తలుపులు తీసేసరికి అప్పటికే కాలిన వాసన రావడాన్ని సిబ్బంది గుర్తించారు. అప్రమత్తం అయ్యే లోపే ఒక్కసారిగా మంటలు వ్యాపించి కంప్యూటర్ ఫర్నిచర్ దస్త్రాలు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక వాహనం రావడానికి చేబ్రోలు రైల్వే గేటు మూత కారణంగా ఆలస్యం అయ్యింది. స్థానికుల సహాయంతో అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అగ్ని ప్రమాద సంఘటన పోస్ట్ ఆఫీస్ ను ఉంగుటూరు తహసిల్దార్ ఏవీ రమణారావు పరిశీలించారు. అగ్నిప్రమాదానికి కారణాలపై పోస్టల్ అధికారులతో తహసీల్దార్ మాట్లాడారు. వివరాలు సేకరిస్తున్నారు. గ్రామంలో పోస్ట్ ఆఫీస్ దగ్ధం కావడం పట్ల గ్రామస్తులు ఆందోళన చెందారు.

ఇద్దరు విద్యార్థులకు దాతలు సైకిళ్ల అందజేత

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం కాగుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు చేబ్రోలు లయన్స్ క్లబ్ ద్వారా సైకిళ్లను గురువారం లయన్స్ జోన్ చైర్మన్ వంకిన ప్రతాప్ అందజేశారు. సైకిల్ కొనుగోలుకు ఆర్థిక సహాయం అందజేసిన దాతలు గుణ్ణం బుల్లబ్బాయి, వంకిన ప్రతాప్‌లకు చేబ్రోలు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శీతల సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హెచ్ఎం ఉమాదేవి, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు వెంకటరమణ సంస్మరణ సభ

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, తాడేపల్లిగూడెం కిరాణా మర్చంట్ అసోసియేషన్ కార్య దర్శి చీతిరాల వెంకటరమణయ్య సంస్మరణ సభ తాడేపల్లిగూడెం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ భవనంలో గురువారం జరిగింది. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఈతకోట భీమశంకరరావు (తాతాజీ) అధ్యక్షత వహించారు. దాదాపు ఐదున్నర దశాబ్దాలుగా వర్తకుల సంక్షేమానికి శితిరాల వెంకటరమణయ్య విశేషంగా కృషి చేశారని ఈతకోట తాతాజీ పేర్కొన్నారు. సమావేశంలో చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి రవి అగర్వాల్, కొవ్వూరి నాగేంద్ర రెడ్డి, ప్రతి జగన్, తంగేళ్ల పేర్రాజు (పెదకాపు), నాగశ్రీ, సింహపురి డిపార్ట్మెంట్ స్టోర్ జీవీఎం కృష్ణ, మండవల్లి చెన్న నాగేంద్ర, డోకల రాము, ఎ. చిన్న వెంకటరామయ్య, నక్కా నాగేశ్వరరావు, పచ్చిపులుసు వేణు, సుభాష్, ప్రసాద్, సుబ్బారావు, జగదీష్, వంశీ, తదితరులు మాట్లాడారు. చితిరాల వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొద్దిసేపు మౌనం పాటించారు. రెండు రోజులుగా పట్టణంలో కిరాణ దుకాణాలు మూసివేసి సంతాప దినాలు పాటించారు.

ఆర్ట్ కాంటెస్ట్ ఈవెంట్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -నూజివీడు టౌన్: ఉత్తరప్రదేశ్‌లోని ఐఏసి ఇఎన్నో వైస్ ఆర్ట్స్ అండ్ కల్చర్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఆన్ లైన్ ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంటెస్ట్ ఈవెంట్లో ఆర్జీయూకేటీ నూజివీడు క్యాంపస్ శ్రీకాకుళం విద్యార్థులు తమ ప్రతిభను చాటినట్లు ట్రిపుల్ ఐటీ నూజివీడు క్యాంపస్ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . విద్యార్థులు కే జోత్స్న, ఎన్ దేవి పథకంతో పాటు సర్టిఫి కెట్లు సాధించారు. డ్రాయింగ్ ,పెయింటింగ్ విభాగాలలో విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారని అధికారులు తెలిపారు. దేశ విదేశాల నుండి వచ్చిన విద్యార్థులు పాల్గొనగా ఆర్జీయూకేటి విద్యార్థులు సత్తా చాటారని అధికారులు తెలిపారు. ఆర్జీయూకేటీ నూజివీడు నిర్దేశకులు ఆచార్య జివిఆర్ శ్రీనివాసరావు పరిపాలన అధికారి ప్రదీప్, డీన్ అకాడమిక్స్ డాక్టర్ లక్ష్మణరావు విద్యార్థులను అభినందించారు.

చెట్ల కొమ్మలు తొలగింపు

విశాలాంధ్ర -ముదినేపల్లి : ప్రధాన రహదారి చెంతన విద్యుత్ హై టెన్షన్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుకు విద్యుత్ శాఖ శ్రీకారం చుట్టింది. ముదినేపల్లి మండలం వడాలి-చిగురుకోటకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి చెంతన ఉన్న తాడిచెట్లు , ఇతర పెద్ద వృక్షాల కొమ్మలు విద్యుత్ లైన్ లకు అడ్డురావడంతో ఈదురు గాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతోంది. ఈ ప్రమాదాన్ని గుర్తించిన అధికారులు స్కై లైట్ వాహనంతో చెట్ల కొమ్మలు తొలగింపు పనులు చేపట్టినట్లు ఎలక్ట్రికల్ ఏఈ పేర్ని రవికుమార్ తెలిపారు.

కార్మికులకు విస్తృత సేవలు అందించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: కార్మికులకు విస్తృత సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని పార్టీ పరంగా నూతనంగా నియమితులైన ట్రేడ్ యూనియన్ కమిటీ జిల్లా అధ్యక్షులు మార్రోజు గణేష్ ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. ట్రేడ్ యూనియన్ కమిటీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గణేష్ గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీపరంగా అనుబంధ కమిటీలను నియమించినట్టు తెలిపారు. కార్మికుల జీవితాలకు భద్రత కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో కూడా వారికి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసే విధంగా రూట్ మ్యాప్ తయారు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, జెడ్పీటీసీ సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, ఏ ఎం సి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంథా ఆవిర్భావ వేడుక

విశాలాంధ్ర-కుక్కునూరు : ప్రజా పంథా ఆవిర్భావ దినోత్సవాన్ని కుక్కునూరు మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. 2022 ఫిబ్రవరి 22 న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అతివాద విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాపంథా ఆవిర్భవించి నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ప్రజాబంధు ఆవిర్భవించి ఏడాదైన సందర్భంగా ప్రథమ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నిర్వహించింది. కురుములతోగు, నెమలిపేట, చీపురుచెలక, తదితర 20 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ పార్టీ జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఎస్కే గౌస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బాసిన సత్యనారాయణ, కల్లయ్య,మడకం మల్లేష్, కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

విశాలాంధ్ర,జంగారెడ్డిగూడెం: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా కెరీర్ గైడెన్స్ కమిటీ చైర్ పర్సన్ కోడూరి రాధాపుష్పవతి విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనరుస్తున్న నలుగురు విద్యార్థినులకు,క్రీడా రంగంలో ఉత్తమ ప్రతిభ కనపరచిన ముగ్గురు విద్యార్థినులకు మానవత సంస్థ తరపున షీల్డ్, సర్టిఫికెట్, పెద్దబాల శిక్ష లను బహుమతి గా అందచేశారు. ఈ కార్యక్రమంలో మానవత రీజనల్ చైర్మన్ దల్లి రామాంజనేయ రెడ్డి, ఉపాధ్యక్షురాలు త్రిపుర రమేష్, కోశాధికారి పల్లి వెంకటరెడ్డి, సీనియర్ సభ్యులు కుమార్ రాజా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.గ్లోరి ప్రశాంతి,ఉపాధ్యాయులు ఎం.ప్రమీలా రాణి కే .సుబ్బలక్ష్మి , సి హెచ్. నాగదుర్గ , ఎం.వెంకట లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

విశాలాంధ్ర -ఏలూరు: తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం ఉదయం గం.10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు ఏలూరు ఆర్ ఆర్ పేట విద్యుత్ భవన్ నందు అవగాహన సదస్సు నిర్వహిస్తామని సీ.జీ.ఆర్.ఎఫ్ చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి బి. సత్యనారాయణ , ఏలూరు ఈ ఈ టి. శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, హెచ్చుతగ్గులు, బిల్లులో సమస్యలు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, బిల్లులో పేరు మార్పిడి, సరఫరా పునరుద్ధరణలో ఇబ్బందులు, నియంత్రికల మార్పిడి తదితర ఫిర్యాదులు అందించ వచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సీ.జీ.ఆర్.ఎఫ్ చైర్మన్ తో పాటు సభ్యులు హరిబాబు, పి. శ్రీనివాస్, బాలాజీ ప్రసాద్ పాండే తదితరులు పాల్గొంటారని తెలిపారు.

లలిత కళలతోనే సామాజిక చైతన్యం

విశాలాంధ్ర -భీమవరం: ప్రపంచ ఇంద్రజాల దినోత్సవాన్ని పురస్కరించు కుని శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో గురువారం డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో మ్యాజిక్ స్టార్ బోస్ ను ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంజనీ కుమార్ మాట్లాడుతూ లలిత కళాలతోనే సామాజిక చైతన్యమని, కళలు మానసిక ఉల్లాసానికి ఆనందానికి దోహదపడతాయన్నారు. మన ప్రాంతానికి చెందిన మ్యాజిక్ స్టార్ బోస్ ఇంద్రజాల రంగానికే గర్వకారణమన్నారు. నిర్వహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మ్యాజిక్ స్టార్ బోస్ డిఎన్నార్ కళాశాల వ్యవస్థాపకులు దంతులూరి నారాయణరాజు కుటుంబీకులని, 55 సంవత్సరాల ఇంద్రజాల కళలో సుదీర్ఘ చరిత్ర సాధించి మ్యాజిక్ స్టార్ బోస్ ప్రసిద్ధికి ఎక్కరన్నారు. ఇటీవల గోవాలో గ్లోబల్ స్కాలర్స్ పౌండేషన్ భారత కళ రత్న అవార్డుతో సత్కరించారని, ఈ సందర్భంగా బోస్‌ను ఘనంగా సత్కరించామని తెలిపారు. కళాశాల గ్రంధాలయ అధికారిణి కె.శిరీష, రంగస్థల నటులు చుక్కసశ్రీ, రిటైర్డ్ పీఈటి గొట్టుముక్కల బంగ్రరాజు, బోస్ కుటుంబ సభ్యులు గాదిరాజు రామరాజు, ఇందుకూరి రామకృష్ణంరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా వైఎస్ఆర్‌సీపీలో ఇరువురికి పదవులు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఏలూరు జిల్లా వైయస్సార్సీపి లో ఉంగుటూరు మండలానికి రెండు పదవులు దక్కాయి. ఏలూరు జిల్లా వైసీపీ పంచాయతీ రాజ్ సెల్ అధ్యక్షులుగా కైకరం గ్రామానికి చెందిన పుప్పాల గోపీ కి పదవి దక్కింది. ఉంగుటూరు గ్రామానికి చెందిన దొంతంశెట్టి సత్యనారాయణ ను వీవర్స్ సెల్ అధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర వైఎస్సార్సీపీ అనుబంధ విభాగం కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వీరిద్దరికీ పదవులు ఇస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో ఇద్దరికి పదవులు కల్పించడం పట్ల మండలంలో సర్పంచులు ,ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి జగన్ బీసీల పక్షపాతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ముఖ్యమంత్రి జగన్ బీసీల పక్షపాతి అని పశ్చిమ డెల్టా బోర్డు చైర్మన్ గంజి మాల దేవి అన్నారు. గురువారం ఆమె వైసిపి కార్యాలయంలో స్థానిక మహిళ నాయకులతో కలిసి పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాదయాత్రలో వాగ్దానం చేసిన భాగంగా ఎమ్మెల్సీలలో 11 మంది బీసీలకు ఇచ్చి బీసీల పక్షపాతిగా నిలిచారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అనేక విమర్శలు గుప్పిస్తున్నారని వాటన్నింటినీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్ట వనజ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి శాశ్వత సమాధి కడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పి టి సి సభ్యులు ఘంటసాల సీనమ్మ, రాష్ట్ర హిస్టరీ అకాడమీ డైరెక్టర్ చిక్కాల మంగతాయారు, రాష్ట్ర ఫిషరీస్ డైరెక్టర్ గుబ్బల, మహిళా నాయకురాలు తోట కల్యాణి, పైలా జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మార్చి నెలాఖరుకు రీసర్వే పనులు పూర్తి

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర -భీమవరం : భీమవరం డివిజన్లో చేపట్టిన భూ రీసర్వే పనులను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు.గురువారం వెలగపూడి సచివాలయం నుండి ఎపి భూ పరిపాలన చీఫ్ కమిషనర్ జి.సాయి ప్రసాద్ రాష్ట్రంలో చేపట్టిన భూ రీ సర్వే పనులపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భీమవరం డివిజన్లోని 128 గ్రామాల్లో భూ రీ సర్వే పనులు చేపట్టాల్సి ఉండగా 47 గ్రామాల్లో సర్వే పూర్తయిందని, ఇంకా 81 గ్రామాల్లో సర్వే మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రౌండ్ కంట్రోల్ పాయింట్స్ 94 గ్రామాల్లో పూర్తయ్యాయని, ఇంకా 34 చేయాల్సి ఉందన్నారు. సర్వే హద్దు రాళ్ళు 10 వేలు వచ్చాయని రానున్న 15 రోజుల్లో రాళ్ళు పాతే పనిని పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, డిఆర్‌ఓ కె.కృష్ణవేణి, జిల్లా సర్వే అధికారి కె.జాషువా పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర -చింతలపూడి : నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ చింతలపూడిలో శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ఎం.పి.డి.ఓ మణి కుమారి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని మొదటి ఫేస్ లో భాగంగా ఏర్పాటు చేసిన చింతలపూడి స్కిల్ హబ్‌లో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ కోర్సుకు గాను శిక్షణ పూర్తి చేసుకున్న వారికి శిక్షణ ధ్రువ పత్రం,ఉద్యోగ నియామక పత్రం అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజి రావు మాట్లాడుతూ శిక్షణ పర్తి చేసుకున్నవారు వీల్స్ ఇండియా లిమిటెడ్, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, మోహన్ స్పింటెక్స్ కంపెనీలకు 30 మంది అభ్యార్థులు ఎంపికయి నియామక పత్రాలు అందుకున్తున్నట్లు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎస్.వి కృష్ణ మోహన్ మాట్లాడుతూ చింతలపూడి స్కిల్ హబ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి వారి ఆధ్వర్యంలో ఇంత మందికి ఉపాధి కల్పించడం చాల ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జి.ప్రవీణ్, వై.పి-ఎంప్లాయిమెంట్ ఆఫీస్, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది కిషోర్, సత్యనారాయణ కార్తీక్, నరసరాజు కళాశాల సూపరింటెండెంట్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రంగనాధరాజును కలిసిన జిల్లా వీవర్స్ అధ్యక్షుడు

విశాలాంధ్ర-పోడూరు : పశ్చిమగోదావరి జిల్లా వీవర్స్ అధ్యక్షునిగా నియమితులైన అందే నాగబసవన్న గురువారం తూర్పు పాలెం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చెరుకు వాడ శ్రీరంగనాథ రాజును మర్యాద పూర్వకంగా కలిసి తన ఎంపికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రంగనాధరాజు నాగ బసవన్నను అభినందించారు.ముఖ్యమంత్రి జగన్ అమలుపరుస్తున్న సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,పార్టీ పటిష్టతకు కష్టపడి పని చేయాలని సూచించారు.

ఆలమూరులో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం పాలమూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం గురువారం జరిగింది. టిడిపి నాయకులు గ్రామం లో ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రజల సమస్యలను నమోదు చేసుకున్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశం పార్టీని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ సెక్రటరీ పాముల రజని కుమార్, ఇంచార్జ్ ఇంటి శ్రీరాములు, తెలుగు యువత అధ్యక్షులు నీలం తాతాజీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు పణతుల మణిబాబు, పణతుల సూరిబాబు, బొక్క శ్రీనుబాబు, బుంగ జయప్రకాష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జగన్ పాలన చూసి ఓర్వలేక టీడీపీ అల్లర్లు

విశాలాంధ్ర-తణుకు: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సుపరిపాలన చూసి ఓర్వలేక రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించి తద్వారా రాజకీయ లబ్ధి పొందాలని టిడిపి అధినేత చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని వైసిపి సోషల్ మీడియా విభాగం జిల్లా కో కన్వీనర్ బుడితి సుజన్ కుమార్ ధ్వజమెత్తారు. కుట్రలలో భాగమే గన్నవరం లాంటి ఘటనలన్నారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే వాడుకుని వదిలేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పోరాడి, ప్రజల పక్షాన బాసటగా నిలిస్తే ప్రజలు ఆదరించి అక్కున చేర్చుకుంటారని, అధికార దాహం తీర్చుకోవడానికి ప్రజలు ముందు నాటకాలు ఆడితే తరిమి తరిమి కొడతారని హెచ్చరించారు.

రోజువారి ఆశీలకు బహిరంగ వేలం పాట

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం పురపాలక సంఘ పరిధిలో 2023-24 సంవత్సరానికి గాను రోజువారి మార్కెట్, వారపు సంత,జంతు వధ శాల యందు రుసుములు వసూలు చేసుకునే హక్కులకు సంబంధించి బహిరంగ వేలం ను మార్చి 3వ తేదీన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి. భవాని ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు రోజువారీ మార్కెట్ కు రూ .15లక్షలు, కబేళా కు రూ.లక్ష రూపాయలు డి డి రూపంలో మార్చి ఒకటవ తేదీ లోపు చెల్లించి కార్యాలయంలో అందచేసిన వారు మాత్రమే వేలం లో పాల్గొనడానికి అర్హులన్నారు. బహిరంగ వేలం లో పాల్గొనటానికి రూ.2వేలు ఎంట్రీ ఫీజుగా చెల్లించాలని, మరిన్ని వివరాలు స్థానిక మున్సిపల్ కార్యాల యంలో రెవెన్యూ విభాగంలో తెలుసుకోవాలని సూచించారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వ చర్యలు శూన్యం

విశాలాంధ్ర-తిరువూరు: రాష్ట్ర ప్రభుత్వం కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, విద్యాభివృద్ధికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు ఎం సాయి కుమార్ ఆరోపించారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు, శిధిలమైన కళాశాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కనీసం తరగతుల నిర్వహణకు కూడా రూం లు లేక బాలికల వసతి గృహంలో లో ఆర్ట్స్ విద్యార్థులకు తరగతులు నిర్వహించడం శోచనీయమన్నారు. శిధిలావస్థకు చేరిన డిగ్రీ కళాశాలలో కనీస సదుపాయాలు, అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు నానావస్థలు పడుతున్నారని, బాలికల వసతి గృహాల్లో క్లాసులు జరపడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. వసతి గృహాల్లో ఉన్న బాలికల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా వేరే చోట పెట్టడమేమిటని, వారికి జరగరానిది ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని సాయి కుమార్ ప్రశ్నించారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీ మరిడమ్మ తల్లి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండలంలోని ఠానేలంక పంచాయతీ వడ్డిగూడెంలో 12 గ్రామాల గ్రామదేవత శ్రీ మరిడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవములు గురువారం ఘనంగా ప్రారంభమ య్యాయి. ఏడు సంవత్సరాల ఏడు నెలల ఏడు రోజులకు వచ్చే అమ్మవారి జాతర మహోత్సవాలను తిలకించేందుకు 12 గ్రామాల నుంచి ప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గురువారం నుంచి మూడు నెలల వరకు అమ్మవారి జాతర మహోత్సవములు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ వారు తెలిపారు.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - చాగల్లు : మండల కేంద్రం చాగల్లు శ్రీ రాజరాజేశ్వరి దేవాల యం ప్రక్కన ఉన్న శిరిడి సాయినాథ స్వామి ప్రాంగణంలో 20వ వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 19 సంవత్సరాల నుండి షిరిడి సాయి నాధుని ఆలయ ప్రాంగణంలో వేలాది మంది భక్తుల సహకారంతో ఉత్సవాలు నిర్వహించి ఆఖరి రోజున అఖండ అన్న సమారాధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అన్న సమారాధనలో సుమారు 3000 మంది భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షునిగా కటకంశెట్టి ఆదిత్య

విశాలాంధ్ర - మామిడికుదురు : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా మామిడికుదురుకు చెందిన కటకంశెట్టి విజయధర్మ ఆదిత్యకుమార్ (విజ్జి బాబు)ను నియమించారు. దీనికి సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులను నియమించామని ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఆదిత్యకుమార్ ప్రస్తుతం నగరం పీఏసీఎస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. జిల్లా అధ్యక్షునిగా నియమితులైన ఆదిత్యకుమార్ గురువారం రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాద రావును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా తనను నియమించేందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలకు. ఆదిత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, పార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆదిత్యకుమార్ స్పష్టం చేశారు.

వికాస కేంద్రం ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-కొవ్వూరు : వికాస కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ శనివారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జె.సునీత బుధవారం తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ లో డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ (ప్రొడక్షన్) ఉద్యోగానికి బి.ఎస్సి కెమిస్ట్రీ, బి.జెడ్.సి, ఎం.పి.సి & సి.బి.జెడ్ గ్రూప్స్ 2017 నుండి 2022 సం॥ల్లో ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.19,477 జీతం, భోజనం, వసతి,రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. నిట్ (ఐసీఐసీఐ) బ్యాంక్ లో రిలేషన్ షిప్ మేనేజర్, సీనియర్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 25 సం॥లోపు అభ్యర్థులు అర్హులు. అంతేకాక డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు కూడా అర్హులు వీరికి సంవత్సరానికి 2.4 నుండి 3.1 లక్షల వరకు ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 25వ తేదీ శనివారం కొవ్వూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వద్ద ఉదయం 10.00 గం.లకు సర్టిఫికెట్స్ జెరాక్స్ లతో హాజరు కావలెను. మరిన్ని వివరాలకు 8309010013 సంప్రదించాలని సునీత పేర్కొన్నారు.

చౌకబారు విమర్శలు తగదు

విశాలాంధ్ర - కొత్తపేట : కార్యకర్త నుండి రాష్ట్ర అధ్యక్షుడు వరకు ఎదిగిన సోము వీర్రాజు పై మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ చౌకబారు విమర్శలు చేయడం తగదని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సంపత్ కనకేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో ఒకే పార్టీ ఒకే జెండా మోస్తూ నాలుగు దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీలో ఒక నిబద్ధత నిజాయితీ కలిగిన నాయకుడిగా పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షుడు స్థాయి వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి సోము వీర్రాజు అన్నారు. అటువంటి వ్యక్తిపై మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. పార్టీ మారే ఉద్దేశం ఉన్నప్పుడు గౌరవప్రదంగా పార్టీకి రాజీనామా చేసి వెళ్లిపోవాలి గాని పార్టీని, పార్టీలో వ్యక్తులపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని వేరే పార్టీ నుండి వచ్చినప్పటికీ భారతీయ జనతా పార్టీ కన్నా లక్ష్మీనారాయణ ఒక ఉన్నత స్థానం కల్పించిందని అటువంటి పార్టీని పార్టీలో వ్యక్తుల్ని విమర్శించడం కన్నా స్థాయి ఏమిటో అర్థం అవుతుందని పబ్బం గడుపుకోవటానికి ఇటువంటి విమర్శలు తగదని సంపత్ అన్నారు.

ధర్మవరం-గుత్తి డబ్లింగ్ విద్యుద్దీకరణ ప్రాజెక్ట్ పూర్తి

విశాలాంధ్ర-విజయవాడ : రైల్వే శాఖ చివరి దశలో ఉన్నా ప్రాజెక్టులపై దృష్టి సారించడంతో మరో ముఖ్యమైన ప్రాజె క్టును అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రంలో డబ్లింగ్, విద్యుదీకరణను పూర్తి చేసుకున్న మరో కీలకమైన ప్రాజెక్ట్ అయిన చిగిచెర్ల నుండి ధర్మవరం మధ్య విభాగాన్ని డబ్లింగ్‌ను పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకువచ్చారు. దాంతో గుత్తి నుంచి ధర్మవరం వరకు 90 కిలోమీటర్ల మేర ఇప్పుడు డబుల్ రైల్వే లైన్ కనెక్టివిటీతో విద్యుద్దీకరించబడింది.గుత్తి - ధర్మవరం డబ్లింగ్ ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఒక ప్రాముఖ్యమైన రైలు లింక్, ఇది దక్షిణ భారత రాష్ట్రాలకు ఒక ప్రవేశ ద్వారంగా కూడా పనిచేస్తుంది.ఈ లైన్ రెండు తెలుగు రాష్ట్రాలను బెంగుళూరు, కర్నాటక రాజధాని నగరం వెలుపల కలిపే ముఖ్యమైన మార్గాలలో ఒకటిగా పనిచేస్తుంది.

యువత దేశాభివృద్ధికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు చేయాలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలు యువత చేయాలని ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే తెలిపారు. ఉల్కాన్ జీ ఉత్సవాల్లో భాగంగా ఏపీ నిట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తిరుపతి జిల్లాలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ఇస్రో)కి చెందిన మొబైల్ వాహనాన్ని (స్పేస్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం) ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రమోద్ పడోలే మాట్లాడుతూ కొత్త ఆలోచనలు విజయానికి దిక్సూచి వంటివని తెలిపారు. యువత నవ్యాలోచనలు, సాంకేతిక నైపుణ్యాలను రక్షణ రంగంలో వినియోగించి దేశ శక్తి, సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానంలో పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. విక్రమ్ సారాబాయ్, సతీష్ ధావన్, అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తల స్ఫూర్తితో రాకెట్, సాటిలైట్స్ లలో ఉపయోగించే పరికరాల తయారీపై దృష్టిసారించాలని విద్యార్థులకు వివరించారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ చదువు, మార్కులే ప్రాతిపదికగా కాకుండా విభిన్న ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తున్నామని, ఇందుకు వారినుంచి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. పోలార్ సాటిలైట్ వెహికల్ (పి.ఎస్.ఎల్.వి), జియో స్టేషనరీ సాటిలైట్ లంచ్ వెహికల్ (జి.ఎస్.ఎల్.వి), లాంచ్ వెహికల్ మార్క్ 3 (ఎల్.వి.ఎమ్ 3), రాకెట్ వాటి పరికరాల నమూనాలను ప్రదర్శించారు. తాడేపల్లిగూడెం చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన పాఠశాలలు, కళాశాలల నుంచి విద్యార్థులు భారీస్థాయిలో వచ్చి పరికరాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్, అసోసియేట్ డీన్ డాక్టర్ తలారి రేష్మా, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ టి.రమేష్, డాక్టర్ హైమావతి, డాక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

వివిధ శాఖలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌బీ మహిళా శిశు సంక్షేమం, అంగన్వాడీ ఖాళీలు ఇతర కార్యకలాపాలుబీ స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారం తదితర అంశాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శు క్లా..అధికారులతో మాట్లాడుతూ ఎస్డీజీ గోల్స్ లక్ష్యాల సాధనకు జిల్లాలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ సక్రమంగా అమలయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టరు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ, ఐసీడీఎస్ పీడీలు కె.శ్రీరమణి, ప్రవీణ, డీఈవో అన్నపూర్ణ, డీసీహెచ్ఎస్ డా. విష్ణువర్ధని, డీసీ ఆరోగ్యశ్రీ డాక్టర్ పి. రాధాకృష్ణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్వో డా సరితా, డిఐవో ప్రభాకర్, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు. తొలుత రీ సర్వేపై సీసీఎల్ఏ జి.సాయిప్రసాద్, సర్వే కమిషనర్ సిద్దార్థ్ జైన్.. అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికా శుక్లా.. జేసీ ఇలక్కియ ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా జిల్లాలో జరుగుతున్న రీ సర్వే కార్యాచరణ ప్రణాళికను సిసిఎల్ఎకు వివరించారు. ఈ వీసీలో ఇన్‌చార్జి ఏడీ సర్వేయర్ బిబిబివి రాజు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రోమా మ్యాజికల్ సమ్మర్ పేరుతో రాయితీలు

విశాలాంధ్ర -రాజమండ్రి: ఓమ్నీ ఛానెల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, టాటా గ్రూప్‌కు చెందిన క్రోమా, తమ అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తోన్న సమ్మర్‌సేల్‌ను ప్రకటించింది. ఇది వినియోగదారులకు విస్తృత ఆఫర్లను హోమ్ అప్లయెన్సస్‌పై అందిస్తుంది. క్రోమా లో విస్తృతశ్రేణి ఎయిర్ కండీషనర్లు, రూమ్ కూలర్లు, రిఫ్రిజిరేటర్లు పై 45 శాతం వరకూ తగ్గింపును వినియోగదారులు ఈ సమ్మర్ సేల్‌లో భాగంగా పొందవచ్చు. క్రోమా ఇప్పుడు విస్తృతశ్రేణి ఎయిర్ కండీషనర్లను ఎంచుకునేందుకు పరిచయం చేసింది. వినియోగదారులు 350కు పైగా ఏసీలు, 450 కు పైగా రిఫ్రిజిరేటర్లను ఎక్స్చేంజ్ అప్‌గ్రేడ్ ప్రయోజనాలు, క్యాష్‌బ్యాక్‌ఆఫర్లు, మరియు 18 నెలల ఈఎంఐ అవకాశాలతో పొందవచ్చు. స్ప్లిట్‌ఏసీలు కేవలం 27,990 రూపాయల నుంచి ప్రారంభమైతే, రూమ్ కూలర్లు 5,990 రూపాయలు మరియు క్రోమా ఫ్రాస్ట్ ఫ్రీ రిఫ్రిజిరేటర్లు 21,990 రూపాయలతో ప్రారంభమవుతాయని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు.

మార్చి 2 మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ : టిట్కో, జగనన్న ఇళ్ళ లబ్ధిదారులకు వెంటనే ఇళ్ళు కేటాయించాలని కోరు తూ సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలో మార్చి 2వ తేదిన జరిగే 'మహాధర్నా'ను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్.కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. దాసరిభవన్‌లోని సీపీఐ జిల్లా కార్యాల యంలో 'మహాధర్నాపోస్టర్' పోస్టర్లను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా జగనన్న కాలనీల నిర్మాణం చేపట్టిందన్నారు. అయితే ఇంటి నిర్మాణానికి అవసరమయ్యే సిమెంటు, స్టీల్, ఇటుకలు, ఇసుక, కంకర, కిటికీలు, తలుపుల ధరలు పెరగంతో ఆటు కూలీల ధరలు కూడా బాగా పెరిగాయని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జగనన్న ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న రూ.1.80 లక్షలు ఇంటికి పునాదులు వేయటానికే సరిపోవన్నారు. ప్రభుత్వం పునరాలోచించి ఆ మొత్తాన్ని రూ.5లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులు తక్షణం ఇంటి నిర్మాణం చేపట్టకపోతే రద్దు చేస్తాం అంటూ వలంటీర్లు బెదిరింపులకు పాల్పడున్నారని కాలనీల్లో మౌలిక సదుపాయాలైన రోడ్లు, కరెంటు, నీళ్ల లేకుండా ఏ విధంగా ఇల్లు నిర్మించుకుంటారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన టిడ్కో ఇళ్లను వైసీపీ ప్రభుత్వం వచ్చి మూడున్నరేళ్లు అయినా పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. టిడ్కో ఇళ్లను అన్ని వసతులతో పూర్తి వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిం చాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ గత రెండు నెలలుగా వివిధ రూపాల్లో పోరాటం చేస్తుందన్నారు. ముందుగా ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిందని, ఇళ్ల నిర్మాణాలు ఏ స్థాయిలో ఉన్నాయ్, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటీ అనే అంశాలను నేరుగా లబ్ధిదారులను కలిసి మాట్లాడామని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని దీక్షలు, నిరసనలు, ధర్నాలు చేశారన్నారు. అధికారులకు వినతి పత్రాలు అందించామని గుర్తుచేశారు. లబ్ధిదారుల నుంచి వారు సంతకాలు చేసి అర్జీలు స్వీకరించి అధికారులకు అందజేశామని చెప్పారు.

ఉద్యమంలో భాగంగా మార్చి 2వ తేదిన విజయవాడలో రాష్ట్రస్థాయి 'మహాధర్నా'ను చేపట్టినట్లు తెలిపారు. ఈ ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల లబ్ధిదారులు హాజరవుతారని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని మండల నుంచి లబ్ధిదారులు ఈ మహాధర్నాలో పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. జిల్లాలో సీపీఐ శ్రేణులు ఈ ధర్నాను జయప్రదం చేయటానికి సమాయత్తం కావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బుడ్డి రమేష్, లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు, పంచదార్ల దుర్గాంబ పాల్గొన్నారు.